ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us &
Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 118 గురువారం 1-05-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

తెలంగాణ ఇస్తే పదేళ్లు...
దోపిడే చేశావ్
మళ్లీ మమ్ములనే విలన్ అంటావా...

ఏం చేస్తున్నాం... ఎం చేస్తలేమో సభకు వస్తే కదా తెలిసేది
కెసిఆర్ విమర్శలను తిప్పికొట్టిన సిఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్30: భారాస రజతోత్సవ సభకు తాము సంపూర్ణంగా సహకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ఇలా ఎప్పుడూ చేయలేదన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన బసవేశ్వర 892 జయంతి వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. పదో తరగతి పరీక్ష ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల భారాస రజతోత్సవ వేడుకల్లో మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలపై సీఎం దీటుగా స్పందించారు. ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజల వద్దకు ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ పథకాలు నిలిపివేసినట్లు కేసీఆర్ చెబుతున్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, ప్రజాపాలన ఆగిందా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయిందా? అని మండిపడ్డారు. విప్లవకారుడు అంటే తుపాకీ పట్టుకోవాల్సిన అవసరం లేదని, విప్లవాత్మక మార్పు తెచ్చే ఎవరైనా విప్లవకారుడని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ పై బసవేశ్వరుడు ప్రభావం ఎక్కువని సీఎం అన్నారు. ప్రభుత్వ తప్పిదాలు సరిదిద్దేలా ప్రతిపక్ష వ్యవస్థ ఏర్పాటు- చేసుకున్నామని అలాగే, ప్రజల అభివృద్ధి జీవన ప్రమాణాలు పెంచేలా రాజ్యాంగం ఏర్పాటు చేసుకున్నట్లు- ఆయన తెలిపారు.

శాసన సభలో సభ నాయకుడిగా నేను, మంత్రులం అంతా పాల్గొన్నామని తెలిపారు. అయితే, నిన్నగాక మొన్న ఒకాయన వరంగల్ లో సభ పెట్టిండని, అయితే మాకేం

అభ్యంతరం లేదన్నారు. ఇక సభకు ఎన్ని వందల బస్సులు అడిగితే అన్ని ఇవ్వండి అని మంత్రి పొన్నంకి చెప్పానని, అధికార పక్షమే కాదు.. ప్రతిపక్ష పార్టీ కూడా ఉండాలని అందుకు సహకరించామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అయితే, సభలో ప్రజల సమస్యలు ఏదైనా ప్రస్తావించారా..? మా లోపాలు చెప్పినవా..? మంచిని అభినందించావా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం నుండి జీత భత్యాలు తీసుకుంటు- న్నారు.. ఏ చట్టంలో ఉన్నది, జీతాలు తీసుకుని పని చేయడం అని అంటూనే.. అన్ని వసతులు అనుభవిస్తూ, ప్రతిపక్ష పాత్ర పోషించకపోతే ఎలా అంటూ మండి పడ్డారు. అసెంబ్లీకి తాను రాను.. పిల్లల్ని పంపిస్తా అంటాడని సీఎం పేర్కొన్నారు. అయితే, మీరెందుకు మరి ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం..? మీకు ఎక్కడిది మమ్మల్ని అడిగే హక్కు.. ప్రతిపక్ష హోదా నీకు ఎందుకు? ఫార్మ్ హౌస్ లో పడుకుని ఏం సందేశం ఇస్తున్నారు? అధికారంలో ఉంటే చెలాయిస్తాం.. లేదంటే అసెంబ్లీకే రాను అంటే ఎట్లా? మేము ఇచ్చినవి అగినయి అంటున్నావన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపు

విభజన చట్టం ప్రకారం పెంచాలన్న పిటిషనర్
విచారణ చేసి తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ,ఏప్రిల్30 : తెలుగు రాష్ట్రాల్రైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య పెంపు విషయంలో సుప్రీంకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ విషయంపై దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టి, తీర్పును రిజర్వు చేసింది. ఈ కేసు రాజకీయ, రాజ్యాంగ దృష్ట్యా రెండు రాష్ట్రాలకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ రీ ఆర్గనైజేషన్ యాక్ట్, 2014లోని సెక్షన్ 26 ప్రకారం, ఏపీ, తెలంగాణలో అసెంబ్లీ సీట్ల సంఖ్యను పెంచాలని చట్టం సూచిస్తుంది. ఈ నిబంధన అమలు చేయాలని కోరుతూ డాక్టర్ కె. పురుషోత్తమ్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ చట్టం ప్రకారం, రెండు రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల, రాజకీయ ప్రాతినిధ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గాల సంఖ్యను సమీక్షించి పెంచాల్సి ఉంటుంది. అయితే, గత కొన్నేళు ్లగా ఈ నిబంధన అమలు కాకపోవడంతో ఈ పిటిషన్ దాఖలైంది. డాక్టర్ పురుషోత్తమ్ రెడ్డి తన పిటిషన్‌లో కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం సెక్షన్ 26ను అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ఈ నిబంధనను అమలు చేయాలని కేంద్రానికి, ఎన్నికల సంఘానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. ఈ విషయంపై గతంలో కూడా సుప్రీంకోర్టులో చర్చలు జరిగినప్పటికీ, తాజా విచారణ అంశం చర్చనీయాంశంగా మారింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కె.సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విస్తృతంగా వాదనలు చేసింది. పిటిషనర్ తరపున వాదిస్తూ, రెండు రాష్ట్రాల్లో జనాభా వృద్ధి, భౌగోళిక అవసరాల ఆధారంగా అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంచడం తప్పనిసరి అని ప్రస్తావించారు. ఏపీలో ప్రస్తుతం 175 అసెంబ్లీ సీట్లు-, తెలంగాణలో 119 సీట్లు- ఉన్నాయి.

కులగణన సర్వే చారిత్రక నిర్ణయం
కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్,ఏప్రిల్30:
దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు- కుల గణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సాహసోపేత నిర్ణయం తీసుకున్న ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలగబోతోందని, అత్యంత శాస్త్రీయంగా కేంద్రం నిర్వహించే ఈ సర్వేలో కులాల వారీగా ఎంత జనాభా ఉందో నిక్కచ్చిగా తెలుతుందని.. తద్వారా ఏ కులానికి నష్టం వాటిల్లకుండా రిజర్వేషన్ల అమలులో న్యాయం జరిగే అవకాశముందని వివరించారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ విజయమంటూ ఆ పార్టీ నేతలు ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటని అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ కుల గణనకు వ్యతిరేకి. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఏనాడూ దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించకపోవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. జనగణన సమయంలో

కూడా కులాన్ని చేర్చలేదుని.. కులగణన చేపట్టాలంటూ 2010లో దేశవ్యాప్తంగా చాలా రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తే ఈ అంశంపై మంత్రుల బృందాన్ని నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నియమించింది. కానీ, కుల గణనకు బదులుగా సర్వే మాత్రమే నిర్వహించాలని నిర్ణయించిందే తప్ప శాస్త్రీయ పద్ధతిలో కులగణన నిర్వహించనే లేదు. కేవలం ఓటు- బ్యాంకు రాజకీయాల కోసమే కులగణన అంశాన్ని కాంగ్రెస్ లెవనెత్తుతుందే తప్ప ఆ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అన్నారు.

సిఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ
అభినందనలు తెలిపిన మాజీ సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్,ఏప్రిల్30:
రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి పదవీవిరమణ చేయడంతో.. రామకృష్ణారావును ప్రభుత్వం నూతన సిఎస్ గా నియమించింది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వచ్చే ఆగస్టులో ఆయన పదవీ విరమణ చేయనున్నారు. ఆయన తన సర్వీసులో నల్లగొండ జాయింట్ కలెక్టర్‌గా, గుంటూరు జిల్లా కలెక్టర్‌గా, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డైరెక్టర్ జనరల్‌గా, 2016 నుంచి ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. 2021 నుంచి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న కుడ్లిగి రామకృష్ణారావు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సిఎస్ శాంతికుమారితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. కొత్త సిఎస్‌కు ఆమె అభినందనలు తెలిపారు.

రాష్ట్రంలోనే పదవ తరగతి ఫలితాల్లో
"మానుకోట మార్క్"

- పకడ్బందీ వ్యూహంతో అత్యుత్తమ విద్యా ఫలితాలు
- పాఠశాలలు,వసతి గృహాలు అన్ని విద్య సంస్థలకు జిల్లా అధికారులను ప్రత్యేకంగా నియమించి క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ
- జిల్లాలో (162) పాఠశాలలలో 100శాతం ఉత్తీర్ణత
- జిల్లా లోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు 201 లో 162 పాఠశాలలు 100% ఫలితాలు సాధించినవి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 582,580,579,574,563 మార్కులు సాధించినారు
- జిల్లా విద్యాశాఖ అధికారి అండ్రు రవీందర్ రెడ్డి

మానుకోట జిల్లా రాష్ట్రంలోనే పదవ తరగతి ఫలితాలలో మానుకోట తన మార్క్‌ను కనపర్చింది.మొదటి స్థానంలో రావడానికి గల కారణాలను సహకరించిన బోధనా సిబ్బంది, ఇతరేతరుల కఠోర శ్రమ గురించి జిల్లా విద్యాధికారి ఎ. రవీందర్ రెడ్డి చెప్పిన వివరాల ప్రకారం.."

తొలి సమయం మహబూబాబాద్ ఏప్రిల్ 30:
నవంబర్ నెల నుండి ప్రత్యేక తరగతులు పదవ తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం వేళలో నిర్వహించడం, విద్యార్థులకు స్పెషల్ పరీక్షలు, వార పరీక్షలు గ్రాండ్ టెస్టులు, ప్రీఫైనల్స్ నిర్వహించి, అట్టి పరీక్ష పేపర్లను వెంటవెంటనే వాల్యుయేషన్ చేసి వాటిలో విద్యార్థులు చేస్తున్న తప్పులని సరిచేసి విద్యార్థులు ఇంకా ఎక్కువ అభివృద్ధి కావడానికి సబ్జెక్టు టీచర్లు ,హెడ్మాస్టర్లు నిరంతర పరిశ్రమ పర్యవేక్షణ చేశారు, అదేవిధంగా ప్రతి ఒక్క విద్యార్థి పరీక్షల ముందు వరకు స్కూల్ కి హాజరయ్యేలా విద్యార్థులని, వారి తల్లిదండ్రులని ప్రోత్సహించారు రేపు పరీక్ష అనే వరకు కూడా జిల్లాలోని ఏ విద్యార్థి కూడా పాఠశాలకు గైర్హాజరు కాకుండా తగిన చర్యలు చేపట్టడం జరిగినది. అదేవిధంగా ఏ విద్యార్థి అయినా ఏ కారణం చేత అయినా పాఠశాలకి రానియెడల అట్టి ప్రధానోపాధ్యాయులు వారి తల్లిదండ్రులను సంప్రదించి వారు పాఠశాలకు వచ్చేలా తగిన చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా

విద్యార్థులు కేవలం పుస్తకాలు మాత్రమే కాకుండా వారికి అదనపు సమాచారము నిమిత్తము స్టడీ మెటీరియల్స్ జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు దాతల సహాయంతో స్టడీ మెటీరియల్ అందింపచేసే కార్యాచరణ నవంబర్ నెలలోనే నిర్వహించడం జరిగింది. దానివలన విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలే కాకుండా అదనపు సమాచారం నిమిత్తం స్టడీ మెటీరియల్ ఉపయోగపడింది. ఇంకా సబ్జెక్టు ఫోరమ్స్ తో సమావేశాలు నిర్వహించి ప్రతి సబ్జెక్టులో మెలకువలు,విద్యార్థులు సులభంగా పరీక్షలో విజయం సాధించే పద్ధతులు అందరు పాఠశాలల్లో ఉపయోగించేలా తగిన కార్యాచరణ చేపట్టబడినది. అంతేకాకుండా సబ్జెక్టు ఉపాధ్యాయులతో, ప్రధానోపాధ్యాయులు ప్రతి పరీక్ష తర్వాత సమీక్ష నిర్వహించి విద్యార్థుల పురోగతిని పరిశీలించి వెనుకబడిన విద్యార్థులకు కావలసిన సహాయాన్ని అందజేయడం జరిగినది. జిల్లా స్థాయిలో ప్రధానోపాధ్యాయుల సమావేశము, వాటిలో విద్యార్థుల యొక్క ప్రగతికి సంబంధించిన రివ్యూ కూడా గౌరవ కలెక్టర్ గారి పర్యవేక్షణ లో చేపట్టడం ఈ విజయానికి దోహద పడింది. జిల్లాలోని ప్రతి విద్యాసంస్థ వసతిగృహం పాఠశాలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగింది. వారు నిరంతరం పర్యవేక్షణ చేయడం ద్వారా ఇట్టి ఫలితాలు సాధ్యమైనవి. అని అన్నారు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, ల నిరంతర సమీక్షలు సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని, డిఈఓ రవీందర్ రెడ్డి తెలిపారు ఫలితాలు వెలబడిన అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన విద్యాశాఖ అధికారులు, డిఈఓ రవీందర్ రెడ్డి, బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, సైన్స్ ఆఫీసర్ అప్పారావు, ఏడి రాజేశ్వరరావు, ఏసీజీఈ శ్రీరాములు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ పూర్ణచంద్రర్ , అజాద్ చంద్ర శేఖర్, విజయ కుమారీ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా బసవేశ్వర జయంతి వేడుక

తొలి సమయం ఏప్రిల్ 30:
బుధవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలు నిత్వహించారు జిల్లా కలక్టర్ %ఉ% మెజెస్ట్రెట్ వై కుమార్ సింగ్ బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళిఅర్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక (సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోలి బీసీ వెల్ఫేర్ ర్ అధికారి నరసింహస్వామి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, జిఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి, డిహెచ్ఓ మరియాన్న, మత్స్యశాఖ జిల్లా అధికారి వీరన్న, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్ వేముల, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

తొర్రూరు పెద్ద చెరువు కట్ట అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి - ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 30
తొర్రూరు పట్టణ ప్రజలు ఆశించిన పెద్ద చెరువు కట్ట అభివృద్ధి కల ఈరోజు సాకారమైంది. ప్రజల ఈ దీర్ఘకాల కోరికను నెరవేర్చడానికి పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి ముందుకొచ్చారు.. తొర్రూరు పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద చెరువు కట్ట నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో ప్రముఖ మహిళా నాయకురాలు శాన్సీ రాజేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారుతొర్రూరు మున్సిపల్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి పనులకు శుభారంభం చేశారు. తరువాత, జేసీబీ యంత్రం ఎక్కి స్వయంగా స్టీరింగ్ తిప్పి నిర్మాణ పనులను ప్రారంభించడం విశేషం..ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. తొర్రూరు పట్టణానికి ఇది ఒక చారిత్రక రోజు. మా ప్రజల దీర్ఘకాల వాంఛను నెరవేర్చడం నా వ్యక్తిగత గర్వంగా భావిస్తున్నాను. ఈ చెరువు కట్ట నిర్మాణం పూర్తి అయితే పట్టణానికి వరదల సమస్య తొలగిపోవడమే కాక, భూగర్భ జలాల స్థాయి పెరగడం, పర్యావరణం రక్షించబడడం, అలాగే అందమైన సుందర ప్రాంతంగా మారడం జరుగుతుంది. మా ప్రభుత్వం ప్రజల అభ్యున్నతిని ప్రధాన లక్ష్యంగా తీసుకొని ముందుకు సాగుతోంది. ప్రతి సమస్యపై దృష్టి పెట్టి, అభివృద్ధి పనులు నిబద్ధతతో కొనసాగిస్తున్నాం.

తొర్రూరు పట్టణ అభివృద్ధిలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి అవుతుంది. మీ అందరి మద్దతుతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువచ్చేందుకు నేను ప్రతిజ్ఞాబద్ధురాలిని..అంతేకాక, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజలు ఎమ్మెల్యే కి తమ కృతజ్ఞతలు తెలిపారు. చెరువు కట్ట నిర్మాణం పూర్తయ్యాక తొర్రూరు పట్టణం అందానికి కొత్త ఒరవడి చేరనుంది..ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, పార్టీ శ్రేణులు, మున్సిపల్ అధికారులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, పట్టణ ప్రజలు, తదితరులు, ఉన్నారు..

విశ్రాంతి ఉపాధ్యాయుల భవన నిర్మాణానికి శంకుస్థాపన

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

తొలి సమయం తొర్రూరు ఏప్రిల్30
తొర్రూరు పట్టణంలో విశ్రాంతి ఉపాధ్యాయుల కోసం నిర్మించనున్న ప్రత్యేక భవనానికి నేడు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని భవన నిర్మాణ పనులకు ప్రారంభ సూచన చేశారు.నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి కూడా ఈ కార్యక్రమానికి హాజరై తమ మద్దతును తెలిపారు..శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తారు. విద్యారంగానికి సేవలందించిన ఉపాధ్యాయుల సేవలను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. విశ్రాంతి పొందిన ఉపాధ్యాయుల సౌకర్యార్థం ప్రత్యేకంగా నిర్మించబడుతున్న ఈ భవనం, వారికి ఒక ప్రశాంతమైన వేదికగా మారుతుంది. ఉపాధ్యాయుల మిత్ర సమ్మేళనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆత్మీయ సదస్సులు నిర్వహించడానికి ఇది ఉపయోగపడుతుంది .ప్రశాంత వాతావరణంలో విశ్రాంతి ఉపాధ్యాయులు కలసిమెలసి తమ అనుభవాలను పంచుకునేలా అవసరమైన సౌకర్యాలు కల్పించబడతాయి. ఇదే సమయంలో యువతకు మార్గదర్శనం చేసే ఒక కేంద్రంగా కూడా అభివృద్ధి చేయాలని మా సంకల్పం, అని పేర్కొన్నారు..ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ..విశ్రాంతి ఉపాధ్యాయులు అందించిన సేవలకు ఇది ఒక చిన్న గౌరవ సూచిక. త్వరితగతిన నిర్మాణం పూర్తిచేసి, వారి చేతుల మీదుగా భవనాన్ని ప్రారంభించేందుకు చూస్తాము అని తెలియజేశారు..స్థానిక ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరై ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.తొర్రూరు పట్టణంలో ఉపాధ్యాయులకు ప్రత్యేక గౌరవం దక్కించాలనే లక్ష్యంతో ముందడుగు వేయడం అభినందనీయమని పేర్కొన్నారు..విశ్రాంతి భవనం నిర్మాణం ద్వారా తొర్రూరు పట్టణం విద్యాసంస్థలకు గర్వకారణంగా నిలవనుంది..

మాధవపురం జెడ్పిహెచ్ ఎస్ ఫలితాలు

పరీక్షలో పాల్గొన్న విద్యార్థుల సంఖ్య 14 ఉత్తీర్ణుల విద్యార్థుల సంఖ్య 14 - 100 శాతం ఉత్తీర్ణత

తొలి సమయం మహబూబాబాద్ ఏప్రిల్ 30:
మహబూబాబాద్ మండలం మాధవ పురం జడ్పీహెచ్ఎస్ పాఠశాల పదవ తరగతి 100% ఉత్తీర్ణత సాధించింది. విద్యార్థు లు 14 మంది పరీక్షల్లో పాల్గొనగా విద్యార్థులు పాస్ అయినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంక బద్రీ నారాయణ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. నక్క విష్ణువర్ధన్ కు 540/600, లావుడ్య గౌతమి 525 /600, ఇస్లావత్ ప్రియాంక 514/ 600, నూకల యశ్వంత్ 501/600, మార్కులు సాదించారు 100% ఉత్తీర్ణత సాధించ డానికి సహకరించిన పదవ తరగతి సిబ్బందికి సహకరించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారునక్కా విష్ణు వర్ధన్ స్కూల్ ప్రథమ స్థానంలావుడ్యా గౌతమి ద్వితీయ స్థానంఇస్లావత్ ప్రియాంక తృతీయ స్థానం

నక్కా విష్ణు వర్ధన్ స్కూల్ ప్రథమ స్థానం

లావుడ్యా గౌతమి ద్వితీయ స్థానం

ఇస్లావత్ ప్రియాంక తృతీయ స్థానం

జనాభా లెక్కలతో పాటు కులగణన కూడా చేపట్టాలని

కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షనీయం

ఎంపీ రవిచంద్ర - ఫలించిన బీఆర్ఎస్ పోరాటం ఎంపీ రవిచంద్ర

తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 30
దేశంలో జనాభా లెక్కల సేకరణ సందర్భంలో కులగణనను కూడా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్న ఎంపీ రవిచంద్రదేశవ్యాప్తంగా జనాభా లెక్కలను సేకరించేటప్పుడు,దాంతో పాటుగా కులాల గణనను కూడా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హృదయపూర్వకంగా స్వాగతించారు.ఇది బీఆర్ఎస్ విజయమని,బీసీల ఐకమత్యానికి ఒక ప్రబల నిదర్శనమని వ్యాఖ్యానించారు.అనాదిగా అన్ని రంగాలలో తీవ్ర అన్యాయాలకు, అణిచివేతకు గురవుతున్న బీసీల పక్షాన బీఆర్ఎస్ నిలబడి పోరాటాలు చేసిన ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. తమిళనాడులో బీసీల సంక్షేమం, అభ్యున్నతికి అమలవుతున్న కార్యక్రమాలు,పథకాలను బీఆర్ఎస్ ప్రతినిధి బృందం ఆ రాష్ట్రంలో పర్యటించి అధ్యయనం చేయడాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో చోటు చేసుకున్న తప్పిదాలను ఎండగడుతూ బీఆర్ఎస్ ఉద్యమించిందని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్స్ కల్పించి తీరాల్సిందేనన్న బీఆర్ఎస్ పోరాట ఫలితంగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానించి కేంద్ర ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.తమ పార్టీ బీఆర్ఎస్, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మొదటి నుంచి కూడా అణగారిన వర్గాలకు కొండంత అండగా ఉంటున్న సందర్భాలను ఎంపీ రవిచంద్ర ప్రస్తావించారు.రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలినాళ్లలోనే ఎస్సీ రిజర్వేషన్స్ వర్గీకరణకు అనుకూలంగా,చట్టసభలలో మహిళలు,బీసీలకు రిజర్వేషన్స్ కల్పించాలని కోరుతూ తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయడమే కాక కేసీఆర్ స్వయంగా ప్రధాని నరేంద్రమోడీని కలిసి వినతిపత్రం అందించడాన్ని.. బీఆర్ఎస్ మంత్రులు, ఎంపీలు పలుమార్లు లేఖలు రాయడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.అలాగే, ఢిల్లీ వేదికగా పలుమార్లు ధర్నాలు చేపట్టి,సభలు, సమావేశాలు నిర్వహించి ఓబీసీల ఐక్యతను దేశానికి చాటి చెప్పామని ఎంపీ వద్దిరాజు వివరించారు. కులగణన చేపట్టే సందర్భంగా ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా, తప్పిదాలు జరుగకుండా పారదర్శకంగా,పకడ్బంధీగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.ఓబీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, చట్టసభలలో 33%, తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్స్ అమలునకు పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని ఎంపీ రవిచంద్ర ప్రధాని నరేంద్రమోడీని కోరారు.అలాగే, తెలంగాణలో మంత్రివర్గ విస్తరణను వెంటనే చేపట్టి ఖాళీగా ఉన్న ఆరింటిలో నాలుగు పదవులను బీసీలకే కేటాయిస్తూ ప్రాధాన్యత శాఖలు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీని ఎంపీ వద్దిరాజు డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి - కాంగ్రెస్ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి

తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 30
తొర్రూర్, పెద్దవంగర, కొడకండ్ల, మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్ను-ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నేడు నియోజకవర్గం లోని తొర్రూరు, పెద్దవంగర, కొడకండ్ల, మండలంలోని వివిధ గ్రామలకు సంబందించిన నాయకుల కుటుంబాల వివహమహోత్సవా వేడుకల్లో పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట బ్లాక్ అధ్యక్షులు, వివిధ మండల అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు, తొర్రూర్, పెద్దవంగర, కొడకండ్ల, మండల ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ కూతురు ఆణిముత్యం

పదవ తరగతిలో 566/600 మార్కులు సాధించిన పేదింటి బిడ్డ

తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 30

చిట్యాల గ్రామం పెద్దవంగర మండలం మహబూబాబాద్ జిల్లాకు చెందిన తన్నీరు మధు- మాధవి లా చిన్న కూతురు తన్నీరు భవాని చిట్యాల ప్రభుత్వ హైస్కూల్లో పదవ తరగతి చదువుతూ 566/600 గాను మార్కులు సాధించింది ఇంత ప్రతిభ కనబరిచిన విద్యార్థికి ప్రభుత్వ స్కూల్ హెడ్మాస్టర్ మరియు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేస్తూ నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ కూడా సాధించిందని గుర్తు చేశారు ఎంతో కష్టపడి తన కూతురు మంచి మార్కులు తెచ్చుకుందని తల్లిదండ్రులు ఎంతగానో సంతోషిస్తున్నారు తన్నీరు భవాని ని గ్రామస్తులు అభినందించారు.... చిట్యాల ఎస్ఎస్సి ఫలితాలలో జడ్పిహెచ్ఎస్ 500 మార్కులు దాటిన 16 మంది విద్యార్థిని విద్యార్థులు 100% ఉత్తీర్ణత కృషి చేసిన పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయుల బృందానికి విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు

పదవ తరగతి ఫలితాల్లో

"శబాష్ కేజీబీవి"

జిల్లా లో 10వ తరగతి కేజీబీవీ బాలికల ఉత్తీర్ణత 99. 88%

496 మంది విద్యార్థినీలు పాల్గొనగా 495 మంది విద్యార్థినీలు ఉత్తీర్ణులు అయ్యారు

15 కేజీ బీవీ స్కూల్స్ గాను 14 స్కూల్స్ 100% ఉత్తీర్ణతను సాధించారు.

తొలి సమయం ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ ఏప్రిల్ 30 :
జిల్లాలోని 15 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు 14 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు పదవ తరగతిలో 100% ఉత్తీర్ణతను సాధించి బళా అనిపించుకున్నాయి మొత్తం జిల్లా లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో 10వ తరగతి పరీక్ష 496 మంది హాజరు కాగా 495 మంది ఉత్తీర్ణులు అయ్యారు, పెద్దవంగరకు చెందిన కేజీబీవీ విద్యార్థిని వర్షిణి నందిని 563/600 మార్కులు సాధించి జిల్లా కేజీబీవీ విద్యాలయాల్లో టాపర్ గాను తొర్రూర్ కేజీబీవీ కి చెందిన కె అనూష 561/600 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది, టా పర్స్ గా నిలిచిన విద్యార్థినీలకు సంబంధిత అధికారులు సిబ్బందిని జిల్లా విద్యాధికారి ఎ. వెంకట్ రెడ్డి అభినందించారు

ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత వివరాలు తొర్రూరు మండల్

తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 30

తొర్రూరు మండలంలోని జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు గుర్తురు ,కంటాయిపాలెం ,వెలికట్ట చర్లపాలెం, జయంతి కాలనీ కేజీబీవీ తోరూర్ ,టీజీ ఎంఎస్ గుర్తురు, 100% సాధించని స్కూలు తొర్రూరు జెడ్పిహెచ్ఎస్ , మాటేడు జెడ్ పి ఎస్ ఎస్ హరిపిరాల అమ్మపురం, జెడ్ పి ఎస్ ఎస్ టాపర్స్ మండలం లోని గ్రామాలు జి సుప్రియ 568/600 జడ్పిహెచ్ఎస్ కంటాయిపాలెం జాహ్నవి 565/ 600 టిఎస్ డబుల్ ఆర్ ఎస్ గర్ల్స్ ఎం అనసూయ 561/ 600 కేజీబీవీ తోరూర్

దుర్గా మాత విగ్రహ ప్రతిష్టాపన వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 30

చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న దుర్గా మాత విగ్రహ ప్రతిష్టాపన మహిత్సవానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దుర్గా మాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.దుర్గా మాత ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, మల్కాపూర్ గ్రామ ప్రజలు సుఖ శాంతులతో ఆయురారోగ్యాలతో ఉండే విధంగా చూడాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్ నిలిపి వేయాలి

ములుగు జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల భారీ శాంతి ర్యాలీ

తొలి సమయం డెస్క్ హైదరాబాద్ ఏప్రిల్ 30:

తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క ద్వారా కేంద్రానికి ప్రజా సంఘాల వినతి గత 10 సంవత్సరాలుగా మధ్య భారతదేశంలోని ఆదివాసులపై దాడులు చేస్తూ నక్సలైట్ల అణచివేత పేరుతో ఆదివాసీ ప్రజలను అణచి వేస్తున్న కేంద్ర ప్రభుత్వం గత సంవత్సర కాలం నుండి ఆపరేషన్ కగార్ పేరుతో కొనసాగిస్తున్న మారణకాండను వెంటనే నిలిపివేయాలని ఆదివాసీ, దళిత, ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం జరిగిన భారీ శాంతి ర్యాలీ చేసిన అనంతరం ప్రజా సంఘాల నాయకులు సోమ రామమూర్తి, జైసింగ్ రాథోడ్, సిద్ధబోయిన లక్ష్మీనారాయణ, సాయిని నరేందర్, పోరిక ఉదయ్ సింగ్ నాయక్, ముంజాల బిక్షపతి, వట్టం ఉపేందర్, బొట్ల బిక్షపతి లు తెలంగాణ పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చిన వినతి పత్రంలో ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు మావోయిస్టులపై దాడుల పేరుతో మధ్య భారతదేశంలోని ఆదివాసీ చట్టాలను ఉల్లంఘించి వేలాది మంది అమాయక ఆదివాసీలను చంపేశారని, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆపరేషన్ కగార్ పేరుతో మార్చి 2026 వరకు మావోయిస్టులను అంతమొందిస్తామని ప్రకటించి ఆదివాసీలపై మారణహోమాన్ని కొనసాగించడం దుర్మార్గమని పేర్కొన్నారు. భారతదేశాన్ని ఇతర దేశాల నుండి రక్షించడానికి నియమించబడిన మిలటరీని స్వంత ప్రజలను చంపడానికి ఉపయోగించడం కేంద్ర ప్రభుత్వ హేయమైన చర్య అని అన్నారు. మధ్య భారతంలోని కేంద్ర బలగాలను వెంటనే వెనక్కి తీసుకొని మావోస్టులతో శాంతి చర్చలు జరపాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చేయవలసిన శాంతి చర్చలకు రాష్ట్ర మంత్రి సీతక్క చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ములుగు జిల్లా కేంద్రం డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ నిండి ప్రారంభమైన శాంతి ర్యాలీకి ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన ఆదివాసులు జిల్లా కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో కగార్ హటావో – బస్తర్ బచావో, ఆదివాసీ బచావో – కగార్ హటావో, శాంతి చర్చలు జరపాలి, ఆదివాసీలను కాపాడాలని, సహజ వనరులను కాపాడాలని, భారత్ లో శాంతిని నెలకొల్పాలని నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో రాజారపు భాస్కర్, పాయం అనిత, కొమరం సమంత, గంటమూరి భాగ్యలక్ష్మి, ఆలం కిషోర్, ధబ్బకట్ల శ్రీకాంత్, కొప్పుల రవి, లకావత్ కరుణాకర్, సమ్మయ్య రాథోడ్, శంకర్ నాయక్, పాలకుర్తి పాపయ్య, లచ్చు పటేల్, గట్ల రాజయ్య, సిద్ధబోయిన శ్రీకాంత్, పాలకుర్తి తిరుపతి తదితరులు పాల్గొన్నారు

సీపెట్ డిప్లామా కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 30

(సీపెట్ డిప్లొమా) సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఫ్యాకల్టీ ట్రైనింగ్ డిపార్ట్మెంట్ వి.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రోగ్రాంలకు కామన్ అడ్మిషన్ టెస్ట్కు దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని సీ పే ట్ ట్రెయినింగ్ ఇన్చార్జి/మేనేజర్ అంజేయశర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజనీరింగ్, టెక్నాలజీ (సీపెట్–హైదరాబాద్) భారత ప్రభుత్వ రసాయనాలు, ఎరువుల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఉన్నత, సాంకేతిక విద్యకు ఒక ప్రధాన విద్యా సంస్థ, తెలంగాణ రాష్ట్రంలో ప్లాస్టిక్, అనుబంధ పరిశ్రమలకు శిక్షణ, సాంకేతిక సేవలను అందించడానికి 1987లో ఈ కేంద్రం స్థాపించినట్లు తెలిపారు. క్యాడ్/క్యామ్/సీఏఈ, టూలింగ్, డిజైన్,

మాన్యుఫాక్షరింగ్, ప్లాస్టిక్స్ ప్రాసెసింగ్, టెస్టింగ్ అండ్ క్వాలిటీ అస్యూరెన్స్ విభాగాల్లో అత్యాధునిక మౌలిక సదుపాయాలు ఈ కేంద్రంలో ఉన్నాయని తెలిపారు. బీఎస్సీ విద్యార్థులకు పోస్ట్ గ్రా డ్యుయేట్ డిప్లొమా ఇన్ ప్లాస్టిక్స్ ప్రాసెసింగ్ అండ్ టెస్టింగ్ కోర్సు ను టెన్త్ విద్యార్థులకు డిప్లొమా ప్రోగ్రామ్స్ ఇన్ ప్లాస్టిక్స్ టెక్నాలజీ అండ్ ప్లాస్టిక్ మౌల్డ్ టెక్నాలజీ కోర్సును అందిస్తోందన్నారు. సీపెట్ వెబ్సైట్ను సందర్శించటంతో ఆన్లైన్లో ధరఖాస్తులు అందజ యవచ్చన్నారు. దరఖాస్తుల సమర్పణకు చివరితేదీ 29 మే,2025 సమీపిస్తోం దన్నారు. కామన్ అడ్మిషన్ టెస్ట్ 8 జూన్, 2025 జరుగు తుందన్నారు.వివరాలకు 94948 44571 సంప్రదించాలని తెలిపారు.

యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలి

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి - ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి

తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 30

యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, డీఎస్ఓ కొమరయ్య, డిఎం సివిల్ సప్లై స్ మహేందర్, డిసిఒ సంజీవరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 2024-25 సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని, కోటి 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.55 లక్షల రైతుల నుంచి 19 లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, వీరికి 2 వేల 289 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామని, యాసంగి పంట కింద ఇప్పటి వరకు కొనుగోలు చేసిన 8 .8 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించడం జరుగుతుందని అన్నారు. మే నెలలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. రానున్న 15 నుంచి 20 రోజుల పాటు సజావుగా ధాన్యం కొనుగోలు చేయడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలులేదని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో రైతులు ధర్నా చేయాల్సిన పరిస్థితి ఎక్కడ రావద్దని మంత్రి అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లులకు కేటాయించే ధాన్యం విలువలో 35% మాత్రమే మనం బ్యాంక్ గ్యారెంటీ అడిగామని, ఏ అంశంలో మినహాయింపులు ఇవ్వడం కుదరదని మంత్రి పేర్కొన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా

10 లక్షల మెట్రిక్ టన్నుల ఇంటర్మీడియట్ గోదాముల కేటాయింపు జిల్లాల వారీగా అవసరం బట్టి మంజూరు చేయాలని మంత్రి పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులకు సూచి ంచారు. ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ రైతులకు సమస్య రాకుండా చూసుకోవాలని అన్నారు. రైతుల దగ్గర నుంచి మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేయడం ప్రాధాన్యతగా అత్యవసర పరిస్థితుల్లో డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు దానం కేటాయింపు చేయడానికి అనుమతులు కూడా కలెక్టర్లకు జారీ చేస్తున్నామని తెలిపారు. హార్వెస్టర్ల తో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి పంట కూతల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని అన్నారు.ధాన్యం కొనుగోలుపై వివిధ రాజకీయ పక్షాలు పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న దుష్ప్రచారాన్ని అధికారులు తిప్పి కొట్టాలని, ఎక్కడైనా నిజంగానే ఇబ్బందులు ఉంటే వాటిని సత్వరమే పరిష్కరించాలని మంత్రి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లు నిబంధనలు ప్రకారం నడుచుకునేలా కలెక్టర్ అదనపు కలెక్టర్లు పకడ్బందీగా పర్యవేక్షించాలని, అత్యధికంగా రైస్ మిల్లులు ప్రభుత్వ పరిధిలోనే ధాన్యం ప్రాధాన్యతతో బిల్లింగ్ చేసేలా చూడాలని అన్నారు. ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్దకు పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నప్పటికీ వేగవంతంగా కొనుగోలు చేయడంలో కొంత ఆలస్యం జరుగుతుందని, వీటిని సంపూర్ణంగా నివారించాలని అన్నారు.ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యం నింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ తో సమావేశమైన పర్యాటక శాఖ అధికారులు

తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 30

హనుమకొండ : మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొనే వివిధ దేశాలకు చెందిన సుందరిమణుల వరంగల్ పర్యటన నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తో పర్యాటక శాఖ అధికారులు బుధవారం సమావేశమయ్యారు. మే 14వ తేదీన హైదరాబాద్ నుండి వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు జిల్లా పర్యటనలో భాగంగా హనుమకొండ లోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయం, ఫోర్ట్ వరంగల్ ను సందర్శించనున్న నేపథ్యంలో ఇక్కడ చేయాల్సిన ఏర్పాట్లకు సంబంధించి పర్యాటకశాఖ డీజీఎంలు నాథన్, ఇబ్రహీం, చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. హైదరాబాద్ లో నిర్వహించనున్న మిస్ వరల్డ్ పోటీలలో వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు పాల్గొననున్నారు. పలు దేశాలకు చెందిన సుందరీమణులు వరంగల్ పర్యటన పర్యటనలో భాగంగా వేయి స్తంభాల దేవాలయం, ఫోర్ట్ వరంగల్ ను సందర్శించేందుకు రానున్నారు. ఈ నేపథ్యంలో రెండు చోట్ల చేయాల్సిన ఏర్పాట్లు, భద్రత అంశాలపై మే 2న హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద,

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, సంబంధిత శాఖల అధికారులతో పాటు ఈవెంట్ ఆర్గనైజర్లు సమావేశమవుతారని పర్యాటకశాఖ అధికారులు తెలిపారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన కోరం కనకయ్య, మల్లి బాబు యాదవ్

తొలిసమయం, ఇల్లందు.ఏప్రిల్, 30.

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దినేని రమేష్ కుమారుడుడా. మద్దినేని పవన్ కృష్ణ గత సంవత్సరం ఇదే రోజున రోడ్డు ప్రమాదంలో మరణించారు. వారికి స్మృతిగా బుధవారం జరిగిన సంవత్సరం కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని పవన్ కృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మరియు గరిడేపల్లి గ్రామానికి చెందిన బట్టు శ్రీను ఇటీవల గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించారు. ఈరోజు జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులో ప్రాణాలు కోల్పోయి ఆ కుటుంబాలకు తీరని లోటు మిగిల్చారని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ పతే మహమ్మద్,గింజల నర్సిరెడ్డి, దమ్మాలపాటి సత్యం జన్నారపు లింగయ్య, నల్లపునేని వినోద రావు యలమద్ది నరసింహారావు వల్లం కొండ బ్రహ్మం, మాగం వెంకటేశ్వర్లు, గుజ్జర్లపూడి రాంబాబు మాలోత్ బావ్ సింగ్, గుజ్జర్లపూడి రాంబాబు, అంబడిపూడి వెంకటేశ్వర్లు పాటి చిన్న లక్ష్మయ్య, ధనియాకుల హనుమంతరావు, దొడ్డ వేణు, వెంకటేశ్వర్లు, అనురాధ, నరసింహారావు అప్పయ్య ఉపేందర్, బట్టు నాను బట్టు రమేష్, తుమ్మ భాస్కర్, గోపి రాణి రాజేష్ రాము తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు

హనంకొండ జిల్లా కలెక్టర్ ప్రవీణ్యా

తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 30

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పరిశ్రమల ఏర్పాటు చేసే విధంగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు బుధవారం మినీ కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కూడా, పరిశ్రమల శాఖ, మున్సిపల్, బీసీ, ఎస్సీ కార్పొరేషన్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ భాగస్వామ్యంతో పరిశ్రమల స్థాపనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో విరివిగా పరిశ్రమలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె తెలిపారు, పరిశ్రమల స్థాపనకు పెండిరగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి నిబంధనల మేరకు అనుమతులు మంజూరు చేయాలని ఆమె కోరారు. భారీ పరిశ్రమల స్థాపనలో ఎటువంటి పర్యావరణ సమస్యలు ఏర్పడకుండా, స్థానికులు అభ్యంతరాలు లేకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా క్వారీ అనుమతులలో ఖచ్చితమైన నిబంధనలు పాటించాలని ఆమె తెలిపారు. పరిశ్రమల స్థాపన ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని, అందుకుగాను జిల్లాలో ఉన్న షాపింగ్ మాల్స్ మరియు ఇతర వ్యాపార సంస్థలు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించడం జరుగుతుందని ఆమె తెలిపారు. పరిశ్రమల స్థాపనకు గాను వివిధ శాఖల ద్వారా వారికి అవగాహన సదస్సులు నిర్వహించడం ద్వారా పరిశ్రమల స్థాపనకు ముందుకు రావడం జరుగుతుందని ఇందుకు గాను బ్యాంకు అధికారులతో సంప్రదించి పరిశ్రమల స్థాపనకు అనువైన వాతావరణం నెలకొల్పాలని ఆమె సూచించారు. పరిశ్రమల స్థాపనకు పెండిరగ్ అంశాలను ఆయా కంపెనీలకు తెలియజేయడం ద్వారా వారు తదుపరి చర్యలు తీసుకునే విధంగా అవకాశం కలుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. చిన్న మరియు మధ్యతరగతి పరిశ్రమల ఏర్పాటుతోపాటు, భారీ పరిశ్రమలు జిల్లాలో ఏర్పాటు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో ఇప్పటివరకు పరిశ్రమల స్థాపనకు గాను 2605దరఖాస్తులు రాగా 1250 దరఖాస్తులు పరిశ్రమల స్థాపనకు అనుమతులు ఇవ్వడం జరిగిందని పెండిరగ్లో 490 దరఖాస్తులు ఉన్నవని ఆమె తెలిపారు. 865 దరఖాస్తులు వివిధ దశల్లో ఉన్నవని వాటిని కూడా పూర్తిచేసి సత్వరమే పరిశ్రమల స్థాపనకు అనువైన వాతావరణం కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ బి. నవీన్ కుమార్, ఎల్.డి.ఎం. శ్రీనివాస్, ఇ.డి. ఎస్సీ కార్పొరేషన్ బాలరాజు, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బసవేశ్వరుని బోధనలు స్ఫూర్తిదాయకం

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 30

బసవేశ్వరుని బోధనలు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.మహాత్మా బసవేశ్వర 892 జయంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లా కలెక్టరేట్ లో బసవేశ్వర చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు సమసమాజ స్థాపన కోసం పోరాటం చేశారని, కులవ్యవస్థ నిర్మూలనకు ఆయన చేసిన కృషిసమాజం మరువలేనిదని తెలిపారు. లింగ వివక్షతను సమూలంగా వ్యతి రేకించిన అభ్యుదయ వాది బసవేశ్వరుడని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్ప లత, డిఆర్డీఓ కౌసల్యాదేవి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ తో సమావేశమైన పర్యాటక శాఖ అధికారులు

తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 30

హనుమకొండ మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొనే వివిధ దేశాలకు చెందిన సుందరిమణుల వరంగల్ పర్యటన నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తో పర్యాటక శాఖ అధికారులు బుధవారం సమావేశమయ్యారు. మే 14వ తేదీన హైదరాబాద్ నుండి వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు జిల్లా పర్యటనలో భాగంగా హనుమకొండ లోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయం, ఫోర్ట్ వరంగల్ ను సందర్శించనున్న నేపథ్యంలో ఇక్కడ చేయాల్సిన ఏర్పాట్లకు సంబంధించి పర్యాటకశాఖ డీజీఎంలు నాథన్, ఇబ్రహీం, చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. హైదరాబాద్ లో నిర్వహించనున్న మిస్ వరల్డ్ పోటీలలో వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు పాల్గొననున్నారు. పలు దేశాలకు చెందిన సుందరీమణులు వరంగల్ పర్యటనలో భాగంగా వేయి స్తంభాల దేవాలయం, ఫోర్ట్ వరంగల్ ను సందర్శించేందుకు రానున్నారు. ఈ నేపథ్యంలో రెండు చోట్ల చేయాల్సిన ఏర్పాట్లు, భద్రత అంశాలపై మే 2న హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, సంబంధిత శాఖల అధికారులతో పాటు ఈవెంట్ ఆర్గనైజర్లు సమావేశమవుతారని పర్యాటకశాఖ అధికారులు తెలిపారు.

మే డే జరగ బోయే పలు అంశాలపై

తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 30

కాజీపేటబాపూజీ నగర్ మే డే రోజు జరగబోయే కార్మికుల దినోత్సవ సభగురించి కాజీపేట లో ఉన్న కార్మిక సంఘాల నాయకులను పిలిపిచ్చి కార్మిక సంఘం నాయకుడు మైసారపు సిరి ల్ లారెన్స్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. కాజీపేట ట్రైసిటీ ఆటో యూనియన్ ముఖ్య సలదారులు సిలువేరు విజయభాస్కర్ మేస్త్రి సంఘం అధ్యక్షుడు ఇమ్మడి రాజు కాజీపేట ఎలక్ట్రిషన్ యూనియన్ అధ్యక్షుడు పోగుల జాక్సన్ పెయింటర్ యూనియన్ అధ్యక్షుడు గబ్బెటి ఎల్లేష్ ట్రై సిటీ యూనియన్ అధ్యక్షుడు గడప శ్రీనివాస్ మార్బుల్ యూనియన్ అధ్యక్షుడు రఫిక్ ప్లంబర్ యూనియన్ అధ్యక్షుడు బిక్షపతిమరియు వారి ప్రధాన కార్యదర్శి లు కమిటీ మెంబర్స్ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది

1కోటి 19లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 30

నియోజకవర్గంలోని ప్రతీ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. చిల్పూర్ మండలం మండలం పల్లగుట్ట గ్రామంలో 1కోటి 19లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు.అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజ స్థంభ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లగుట్ట గ్రామానికి ఎంత చేసిన తక్కువేనని, నాకు ఎల్లప్పుడూ అండగా పల్లగుట్ట ప్రజలు నిలుస్తారని తెలిపారు. పల్లగుట్ట గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు.ఈ రోజు 1కోటి 19లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించుకున్నామని, అతి త్వరలో మరో కోటి రూపాయల సిసి రోడ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. పల్లగుట్ట గ్రామానికి 50ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇచ్చానని త్వరలోనే మరో 50ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు. పల్లగుట్ట గ్రామం చాలా పెద్ద గ్రామం అని అందుకు అనుగుణంగా నిధుల కేటాయింపు కూడా పెద్దగానే ఉంటుందని అన్నారు. అందుకు పల్లగుట్ట గ్రామ ప్రజల సహకారం కావాలని తెలిపారు. గత ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఎం అభివృద్ధి చేశాడో మీ అందరికీ తెలుసని, నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్ల నిధులు తీసుకువచ్చానని, రానున్న రోజులలో మరిన్ని ఎక్కువ నిధులు తీసుకువచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలు గర్వపడే విధంగానే నా పని తీరు ఉంటుందని,తాను ఏనాడూ అవినీతికి పాల్పడలేదని, పనులు,పదవులు,పథకాలు అమ్ముకోలేదని స్పష్టం చేశారు. రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16నెలలోనే అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. 2లక్షల లోపు పంట రుణాలు ఉన్న 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణాలను ఒక్క ఏడాదిలోనే మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపార. దేశంలోనే ఎక్కడా లేని విధంగా సన్నాలకు 500 బోనస్ అందుస్తున్న మొట్ట మొదటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని అన్నారు. రాష్ట్రలోని 3కోట్ల 10లక్షల మంది రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాలకు వడ్డీ మాఫీ వంటి అనేక పథకాలను అమలు చేస్తోందని వివరించారు. గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి పండుగ సందర్భంగా ఆ తల్లీ దీవెనలు పల్లగుట్ట ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీధర్ రావు, స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దేశానికి దిక్సూచి నాడు బెంగాల్... నేడు తెలంగాణే

ఒక బీసీ బిడ్డగా మంత్రిగా ఎంతగానో సంతోష పడుతున్న

తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 30

హైదరాబాద్ మన దేశానికి దిక్సూచిగా నాడు బెంగాల్ ఉంటే నేడు తెలంగాణే అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. సామాజిక దృక్పథం కలిగిన తెలంగాణ ప్రభుత్వం ఒత్తిడితోనే కేంద్ర ప్రభుత్వం కులగణనకు అంగీకారం తెలిపిందని ఆమె అన్నారు. ఇది తమ నాయకుడు రాహుల్ గాంధీ ఆశ, ఆశయమని తమ రాష్ట్ర ప్రభుత్వ పెద్దల కృషి అని సురేఖ అభిప్రాయపడ్డారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం అంటూ సురేఖ వ్యాఖ్యానించారు. ఈ పరిణామాల పట్ల ఒక బీసీ బిడ్డగా బీసీ మంత్రిగా ఎంతగానో సంతోష పడుతున్నట్టు ఆమె వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ నిర్ణయంపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ బుధవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామనడం తెలంగాణ ప్రభుత్వ సంపూర్ణ విజయమని మంత్రి సురేఖ చెప్పుకొచ్చారు. తమ నాయకుడు, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా సామాజిక అసమానతలు, కుల రుగ్మతలు తొలగించడానికి దేశవ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా సురేఖ గుర్తు చేశారు. రాష్ట్రంలో తమ మా ప్రభుత్వం చేపట్టిన కులగణన ఆధారంగా బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసిందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన కుల గణన ఆధారంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని పేర్కొనడం సంతోషంగా ఉందన్నారు. ఇది ఒక్క విప్లవాత్మకమైన చర్యగా తాను అభివర్ణిస్తున్నట్టు చెప్పారు. దీని ద్వారా సామాజిక రుగ్మతలు తొలగి అందరికీ సామాజిక న్యాయం జరుగుతుందని ఆకాంక్షిస్తున్నట్టు మంత్రి సురేఖ చెప్పారు.

కేసీఆర్ కార్మికుల పక్షపాతి

తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 30

కేంద్రం తెచ్చిన నాలుగు కార్మిక చట్టాలను వెంటనే రద్దు చేయాలి ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఆయన కార్మిక సంఘాల నాయకులతో కలిసి బుధవారం రోజున విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ గారు మాట్లాడుతూ పది సంవత్సరాలుగా సంఘటిత, అసంఘటిత కార్మికుల కోసం మే నెల మొత్తం మీ కార్మిక మాస ఉత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ ఏడాది కూడా మే నెల మొత్తం కార్మిక మాసోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు కార్మికుల చట్టాల పై అవగాహన కల్పిస్తూ హక్కుల సాధనకై ఉద్యమించనున్నట్లు తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని అన్నారు.కరోనా కాలంలో సంఘటిత అసంఘటిత, రంగాల కార్మికులను ఆదుకున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని, నాయకుడు కేవలం కేసీఆర్ గారిని తెలిపారు.భవన నిర్మాణ కార్మికుల కోసం ప్రత్యేక బోర్డు సైతం ఏర్పాటు చేయడం జరిగిందని, బీమా సౌకర్యం, నైపుణ్య శిక్షణను సైతం లో అందించడం జరిగిందని వివరించారు.ప్రతి ఏటా కార్మిక మాసోత్సవాల్లో భాగంగా కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.కార్మిక మాసోత్సవాల సందర్భంగామేడే రోజున వాడ వాడల జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.మే నెలలో అన్ని కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించనున్నట్లు ప్రకటించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కోసం సైతం సదస్సును నిర్వహిస్తామని అన్నారు.కార్మికులకు కో ఆపరేటివ్ సొసైటీల ప్రాముఖ్యతను తెలిపి సహకార సంఘాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు.అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన మున్సిపల్ కార్మికులకు 25 వేల కనీస వేతన ఇవ్వాలని డిమాండ్ చేశారు.మే 20 తేదీన దేశ వ్యాప్తంగా జరగనున్న సర్వతిక సమ్మె జయప్రదం చేసేందుకు కృషి చేస్తామని అన్నారు.ఉపాధి హామీ పని దినాలను 150 కి పెంచి... రోజు కూలి 350 ఇవ్వాలని డిమాండ్ చేశారు గ్రామపంచాయతీ కార్మికులకి కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ఎన్నిక హామీలు అయిన అంగన్వాడీ, ఆశా వర్కర్స్, ఫీల్డ్ అసిస్టెంట్ లకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారుప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం బాకీ ఉన్న పెండింగ్ బిల్లులను సైతం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసి రెండు పీఆర్సీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు బీడీ కార్మికుల కటాఫ్ తేదీ 2014 తొలగించి కొత్త పెన్షన్లను అందించాలి కాంగ్రెస్ ఎన్నికల హామీ ప్రకారం ఆటో కార్మికులకు సంవత్సరానికి 12000 వెంటనే అందించాలిభవన నిర్మాణ బోర్డు కార్మికుల పెండింగ్ బిల్లు విడుదల చేయాలి గిగ్ వర్కర్స్ కు బీమా సౌకర్యం కల్పించాలని కోరారు విలేకరుల సమావేశం లో కార్మిక సంఘాల నాయకులు నాయిని రవి, ఎంజాల మల్లేశం, కాటాపూర్ రాజు, రవీందర్ రెడ్డి, ఈసంపెల్లి సంజీవ, తేలు సారంగపాణి, రఘు, అరుణ్, రఘుపతి రెడ్డి, సిద్ధిక్, రవి, జయరాం, బాబు, రామ్మూర్తి, నరహరి, బిక్షపతి, కొండల్ రెడ్డి, సునిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

మేడే ను జయప్రదం చేయండి

అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

సిఐటియు పోరాట ఫలితంగా టీచర్లు, హెల్పర్లకు నెలరోజుల వేసవి సెలవులు

తొలిసమయం, ఇల్లందు.ఏప్రిల్, 30.

నేటి మేడే ను జయప్రదం చేయండి! సింగరేణి జే కె ఓసీ,వర్క్ షాప్, స్టోర్స్, ఎస్ అండ్ పీ సి, హాస్పిటల్ లలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్,సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే డే ప్రచారంలిమే 20 దేశవ్యాప్త సార్వత్రికసమ్మెలో పాల్గొనండి!! సీఐటీయూ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ పోరాట ఫలితంగా టీచర్లు హెల్పర్ల కు నెల రోజుల వేసవి సెలవులుసింగరేణి కార్మికుల్లో మే డే జయప్రదం చేయాలని కోరుతూ అబ్దుల్ నబి తాళ్లూరి కృష్ణ వరంగంటి రాజ మొగిలి, ఆర్ బీ జనార్ధన్ రాజు కరపత్ర ప్రచారం చేశారు.అంగన్వాడీ నాయకుల గూడెం, ఇల్లందుల పహాడ్,రాగబోయిన గూడెం ఐసీడీఎస్ సెక్టార్ ల జనరల్ బాడీ సమావేశాలలో సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఈసం వెంకటమ్మ , ప్రాజెక్టు కార్యదర్శి కళ్ళేపల్లి మరియ లు పాల్గొని మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కార్మిక పని ప్రదేశాలు, నివాస ప్రాంతంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం నాయకుల గూడెం, రాగబోయిన గూడెం సెక్టార్ లలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ గారలు జయ , జ్యోతి గార్లకు మే 20 న జరిగే సార్వత్రిక సమ్మె కు సంబంధించిన నోటీసు ను అందించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోడీ తెచ్చిన 4 లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా జరుగుతున్న సార్వతిక సమ్మె బీఎమ్మెస్ మినహా అన్నిజాతీయ కార్మిక సంఘాలు,ఫెడరేషన్లు, అసోసియేషన్ లు,స్థానిక సంఘాలు మే 20 సమ్మె లో భాగస్వామ్యం అవుతున్నాయని ఇది చారిత్రాత్మక సమ్మె అని అన్నారు. ఈరోజు తెల్లవారు ఝామున ఇల్లందు పోలీసులు మహిళలు అని చూడకుండా అక్రమంగా అరెస్టు చేయడాన్ని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు ఈసం వెంకటమ్మ తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమాలలో ఎస్ కే ఫాతిమా, మంగ, కుమారి, సుభద్ర, అంజమ్మ,అరుణ పద్మ,సరిత, సమత,దేవమణి,శ్రీలత, సరస్వతి, అరుణ,శోభా పాల్గొన్నారు.

ఫుట్వేర్, ఫ్యాషన్, ప్లాస్టిక్ టెక్నాలజీ కోర్సులు చదివితే సత్వరం ఉద్యోగం

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 30

జాతీయ ఎఫ్.డి.డి.ఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తేజ్ లోహిత్ రెడ్డి తెలిపారు.వరంగల్ ఏప్రిల్ 30 ఫుట్వేర్, ఫ్యాషన్, ప్లాస్టిక్, ప్యాకేజింగ్ టెక్నాలజి రంగాల కోర్సులు చదివితే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్వరం అత్యున్నత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని భారత ప్రభుత్వవం,ప్రభుత్వ వాణిజ్యం, పరిశ్రమల అనుబంధ జాతీయ ఫుట్వేర్ డిజైన్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఐ.ఎ.ఎస్ అధికారి ఎన్.తేజ్లో హిత్ రెడ్డి చెప్పారు, పదవతరగతి, ఇంటర్ విద్యార్థులకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఈ కోర్సులు ఉజ్వల భవిష్యత్తును అందిస్తాయని ఆయన స్పష్టం చేశారు.బుధవారం వరంగల్ రైల్వేస్టేషన్ రోడ్డులోని గ్రాండ్ గాయత్రి హోటల్లో కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలు ఎఫ్.డి.డి.ఐ, సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజనీరింగ్, టెక్నాలజీ (సిపెట్), ఇం డియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్యాకెజింగ్ కోర్సులు, విద్యార్హతలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల పై ఎఫ్.డి.డి.ఐ ఈడి తేజ్ లోహిత్ రెడ్డి వివరించారు. యువత అత్యున్నత వేతనాలతో జీవితం లో సత్వరం స్థిరపడేలా ఇంజనీరింగ్, మెడికల్ తదితర కోర్సులు స్థాయిలోనే భారత ప్రభుత్వం జాతీయ స్థాయిలో ఎఫ్.డి.డి.ఐ సంస్థలను అంతర్జాతీయ ప్రమాణాలతో హైదరాద్లో సహ దేశంలో 7 ప్రముఖ క్యాంపస్లను ఏర్పాటుచేసిందని చెప్పారు. హైదరాబాద్ పాటుగా ఇతర క్యాంపస్లలో ఆండర్ గ్యాడ్యుయట్లో బ్యాచులర్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్, బ్యాచులర్ ఆఫ్ ఫుట్ వేర్ డిజైన్, ప్రోడక్షన్, బ్యాచులర్ ఆఫ్ లెథర్, లైఫ్ స్టైల్, ప్రొడక్షన్ డిజైన్ ఆండర్ గ్రాడ్యుయట్ కోర్సులున్నాయని చెప్పారు. అలాగే ఈ కోర్సులలోనే పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులున్నాయని ఆయన తెలిపారు. అండర్ గ్రాడ్యుయట్ కోర్సులకు ఏదైనా ఇంటర్ ఉత్తీర్ణత, పోస్టు గ్రాడ్యుయట్ కోర్సులకు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సరిపోతుందని ఆయన తెలిపారు. ఈ య ఎజి, పీజీ కోర్సులకు జాతీయ స్థాయిలో ప్రవేశ పరీక్షలు జూన్లో ఉంటాయని, ధరఖాస్తులు మే 7వ తేది వరకు ఆన్లైన్లో డబ్లు. డబ్లు డబ్లు. ఎఫ్. డి.డి.ఐ. ఇండియాలో నమోదు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వివరాలకు మొబైల్ 9440471336లో సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కోర్సులు చదివే విద్యార్థులకు స్కాలర్షిప్లు, విద్యా రుణాలు ఇస్తారని అలాగే చదువుతున్నపుడే ఉద్యోగం పోందే అవకాశం కూడ ఈ కోర్సుల్లో ఉందని ఆయన వివరించ చారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యున్నత స్థాయి ల్యాబ్లు, ప్రాక్టికల్ శిక్షణతో ఈ కోర్సులు ఉంటాయని ఆయన చెప్పారు. ఈ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల కోసం తమ సంస్థకు ప్రముఖ విదేశీ విశ్వ విద్యాలయాలు, అంతర్జాతీయ జాతీయ పరిశ్రమలతో ఒప్పందాలు ఉన్నాయని ఐ.ఎ.ఎస్ అధికారి తేజ్లోహిత్ రెడ్డి వివరించారు. ఈ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి ప్రముఖ కంపెనీలలో అత్యున్నత వేతనాలు, హోదాతో ఉద్యోగాలు చేస్తున్నారని ఆయన ప్లేస్మెంట్ పవర్పాయింట్ ప్రజంటేషన్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థల ఈ కోర్సుల పై సరైన ప్రచారం, అవగాహనలేక విద్యార్థులు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటర్, పదవ తరగి పూర్తి చేసిన గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఈ కోర్సులపై దృష్టిపెట్టి ఉజ్వల భవిష్యత్తు పోందేలా ఎపిడిడిఐ కోర్సులను వినియోగిం చుకోవాలని ఆయన కోరారు. అలాగే ప్లాస్టిక్ రంగంలో గణనీయమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలిగిన సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజనీరింగ్, టెక్నాలజీ (సిపెట్) సంస్థ హైదరాబాద్ ఉందని ఆ సంస్థ శిక్షణాధికారి బిప్రవీణ్ కుమార్ చెప్పారు. తమ సంస్థలో ప్లాస్టిక్ మౌల్డ్ టెక్నాలజీ, ప్లాస్టిక్ టెక్నాలజీలో 10వ తరగతి అర్హతతో మూడేళ్ల డిప్లోమా, సైన్స్ డిగ్రీతో 2 ఏళ్ల పీజీ డి ప్లోమా కోర్సులున్నాయని వీటికి జూనైన జాతీయ స్థాయిలో ప్రవేశ పరీక్ష ఉంటుందని ఆయన తెలిపారు. ఇందుకు గాను ధరఖాస్తులు మే29వరకు చేయాలని, వివరాలకు డబ్ల్యు.డబ్ల్యు,డబ్ల్యు, సి.ఐ.పి.ఈ.టి. జీవోవి. ఇన్ వెబ్సైట్లో సంప్రదించాలని ఆయన కోరారు. ఈకోర్సులు చదివే విద్యార్థులకు స్కాలర్ షిప్పుంటాయని ఆయన వివరించారు. అలాగే ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ సంస్థ డిప్యూటి డైరెక్టర్ ఎన్.నటరాజ్ మాట్లాడుతూ ఫుడ్, ఫార్మసి తదితర పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలిచ్చే మాస్టర్ ఆఫ్ లి టెక్నాలజీ ప్యాకెజింగ్ టెక్నాలజీ ప్రవేశాలకు జూన్ 15 వరకు ధరఖాస్తు చేయాలని, ప్రవేశ పరీక్ష జూన్ 22న ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కోర్సుల వివరాలకు సంస్థ వెబ్సైట్ డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు.ఐ.ఐ.పి-ఇన్మామ్లో సంప్రదించాలని ఆయన కోరారు.

బాబాయ్ హోటల్‌లో ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు

తొలిసమయం, కొత్తగూడెం ఏప్రిల్ 30

కొత్తగూడెం పట్టణంలోని బాబాయ్ హోటల్‌లో ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హోటళ్లలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా? లేదా అనే విషయాలను పరిశీలించారు. హోటల్ పై వచ్చిన ఫిర్యాదు మేరకు తనిఖీలు చేసినట్టు సమాచారం. హోటల్ లో వాడుతున్న ముడి సరుకులను తనిఖీ చేసి హోటల్‌లో నెలకొన్న అపరిశుభ్ర వాతావరణాన్ని చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షల్లో వ్యాపారం లైసెన్స్ మాత్రం లేదు ఎన్నాళ్ళ నుంచో రైతు బజార్ ప్రాంతంలో ఎప్పటినుండో ఉన్న బాబాయ్ హోటల్ రోజుకు సుమారుగా 20 వేలు చొప్పున నెలకు లక్షల్లో వ్యాపారం చేస్తున్నప్పటికి ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ లేకపోవడంతో పాటుగా బహిరంగంగా రోడ్డుపైనే వంటలు చేయడం గురించి



మున్సిపల్ అధికారులు, జిల్లా కలెక్టర్ సహా రాష్ట్ర అధికారులకు అందిన ఫిర్యాదు మేరకు అధికారులు తనిఖీలు చేపట్టినట్టు సమాచారం...

పలు వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి కొండా సురేఖ

తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 30

వరంగల్, హన్మకొండ జిల్లాల్లో బుధవారం జరిగిన వివాహ వేడుకల్లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారు పాల్గొన్నారు. వరంగల్ లోని ఆకుతోట కన్వెన్షన్ హాల్ లో అపరజిత-యుగేష్ దంపతుల మరియు హనుమకొండ హంటర్ రోడ్ లోని డి కన్వెన్షన్ లో సుప్రియ- ప్రదీప్ కుమార్ దంపతుల వివాహ వేడుకలలో మంత్రి కొండా సురేఖ పాల్గొని, ఆహ్వానితులతో సరదాగా గడిపారు. నూతన దంపతులకు నూతన వస్త్రాలు బహూకరించి నిండు మనసుతో ఆశీర్వదించారు. మంత్రి కొండా సురేఖకు ఆహ్వానితులు ఘనస్వాగతం పలికారు. మంత్రితో ఫోటోలు, సెల్ఫీలు దిగుతూ ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. అపురూప క్షణాలను కెమెరాల్లో బంధించారు. కష్టసుఖాల్లో తమ వెంట నడిచే సురేఖమ్మ సదా తమ గుండెల్లో వుంటుందని వారు భావోద్వేగానికి లోనయ్యారు. తన పై ఎంతో అభిమానం, ఆప్యాయత, అనురాగాలను ప్రదర్శిస్తూ, తన వెంట నడిచే వ్యక్తులు దొరకడం తన పూర్వజన్మ సుకృతమని మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు.

ఉగ్ర దాడిని నిరసిస్తూ ఉప్పొంగిన హిందూ ఐక్యవేదిక నిరసన

తొలిసమయం, ఇల్లందు.ఏప్రిల్, 30.

పహల్గాం లో హిందువులపై అమాన వీయంగా ఉగ్రవాదులు హతమారుస్తూ రాక్షసంగా వ్యవహరించడం హేయమని మరోసారి ఇటువంటి ఘటనలు పునర్వతం కాకుండా దేశం సమాయత్తం కావాలని హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో కాశ్మీర్ పహాడ్గంలో హిందువులపై ఉగ్రవాదుల నరమేధం పై నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీ నిర్వహించారు..పలు కులాలకు చెందిన వర్గాల వారు హిందూ మత పెద్దలు ఈ ర్యాలీలో పాల్గొని పాకిస్తాన్ కి వ్యతిరేకంగా ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.. ఈ సందర్భంగా పహాల్గాం ఘటనలో మృతి చెందిన మృతులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు శుభాకాంక్షలు

తొలిసమయం, ఇల్లందు.ఏప్రిల్, 30.

నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో 10వ తరగతి ఫలితాలను విడుదల చేశారు. ఈ పరీక్షల్లో నియోజకవర్గ వ్యాప్తంగా ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఫెయిల్ అయినా విద్యార్థులు అధైర్య పడవద్దని మరల సప్లమెంటరీ పరీక్షలు రాసి పాస్ కావచ్చని సూచించారు. విద్యార్థులు మున్ముందు ఎన్నో విజయాలు సాధించాలని, అలాగే పరీక్ష ఫలితాల్లో అందరికీ ఆశించిన మార్కులు రాకపోవచ్చని, ఎవరూ నిరాశ పడొద్దని కోరారు. విద్యార్థులు తొందరపడి చెడు నిర్ణయాలు తీసుకోవద్దని, మిమ్మల్ని కళ్ళలో పెట్టి చూసుకుంటున్న మీ కన్న తల్లిదండ్రులు కన్నీరు మిగల్చవద్దని కోరారు.

అన్యువల్ స్పోర్ట్స్ సెల్ డిఫెన్స్ సమ్మర్ కోచింగ్ క్యాంప్

తొలి సమయం వరంగల్ మే 1

జక్కుల రవీందర్ యాదవ్ 62 డివిజన్ కార్పొరేటర్ కాజీపేట హనుమకొండ జిల్లాకాజీపేట సోమిడి గవర్నమెంట్ హై స్కూల్ లో మే 1 నుండి జూన్ 2 వరకు,ఉదయం 5:30%ఖుఎ% నుండి 7:%ఖుఎ% వరకు సెల్ఫ్ డిఫెన్స్ కోచింగ్, ఫర్ కిడ్స్ అండ్ గర్ల్స్,జక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో మాస్టర్ మోహన్లాల్ కోచింగ్ ఇవ్వడం జరుగుతుంది ..,కుంపు, టేకు వండో, బేసిక్ జిమ్నాస్టిక్, బేసిక్ బాక్సింగ్, బేసిక్ ఇండియన్ స్టిక వంటివి కోచింగ్,కావున కాజీపేట్, సోమిడి పిల్లలు ఇటువంటి కోచింగ్ తీసుకొని ఫిట్నెస్ ఇంప్రూవ్ చేసుకోవాలని , ప్రతి మహిళ సెల్ఫ్ డిఫెన్స్ కోచింగ్ తీసుకోవడం వలన వారికి మరింత ఉపయోగం ఉంటుందని, ఈ సదవకాశాన్ని వినియోగిం చుకోవాలని.జక్కుల రవీందర్ యాదవ్ తెలిపారు.

139వ మేడేను జయప్రదం చేయండి

తొలిసమయం, ఇల్లందు.ఏప్రిల్, 30.

కార్మికులను కట్టు బానిసత్వానికి గురిచేసే లక్ష్యంతో మతోన్మాద బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చేకార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా 139వ మేడేను నిర